# ‘చైతన్య’

చలపతిరావు, కరణం రంగనాథరావుగారింటికి చేరేసరికి యింకా సూర్యాస్తమయం పూర్తిగా కాలేదు. రంగనాథరావుగారి గొంతుక కొంచెం గంభీరంగానే వినిపిస్తున్నది.

“ఓం అగ్నిశ్చ, మా మన్యుశ్చ, మన్యుపతయశ్చ, మన్యుకృతేభ్యః పాపేభ్యోరక్షన్తాం, యదాహ్నా పాపమకార్షం మనసా, వాచా, హస్తాభ్యాం పద్భ్యాముదరేణ శిశ్నా ...”

ఆచమనమంత్రాన్ని వినటంతోటే సిగ్గుపడ్డాడు చలపతి; తాను బ్రాహ్మణుడై పుట్టి సంధ్యావందనాన్నైనా నిత్యవిధుల్లో చేర్చుకుని నిర్వర్తించలేక విసర్జించినందుకు. రంగనాథరావుగారి అనుష్ఠానం పూర్తికావటానికింకా ఆలస్యముందిగదా యీ లోగా రంగయ్యశ్రేష్ఠి నన్నా చూచివద్దామని సరాసరి శ్రేష్ఠిగారింటికి వెళ్లాడు. ఏడు గంటలు దాటలేదేమో ఇంకా అప్పటికి “శివాలయానికెళ్లారు” అని శ్రేష్ఠి భార్య వరహాలు చెప్పటంతో పోనీ యీ రూపేణానన్నా శివదర్శనం చేసుకున్నట్లవుతుందని సంతోషిస్తూ శివాలయానికి దోవతీశాడు.

శివాలయానికి ప్రదక్షిణంచేసి లోనికి వెళ్లిన చలపతిరావుకు, చేతిలో చేయివేసికొని, పదుముకు గుడ్డ బిగించి, అరమోడ్పు కన్నులతో ధ్యానముద్రలో నిలబడిన రంగయ్యశ్రేష్ఠి కన్పించాడు. శ్రేష్ఠి పెదవులు శ్రేష్ఠి భగవద్ధ్యానంలో మునిగివున్నాడని అడగకుండానే చెపుతున్నయ్. రంగయ్యశ్రేష్ఠికి మరే ధ్యాసాలేదని చలపతిరావు కొట్టిన గంటలూ, పూజారి చేయిజారిపడి గొల్లున గోలపెడుతూ చిందరవందరగా పడిపోయిన తీర్థంచెంబు, వుద్ధరిణా, రుద్రపాదాలూ కూడా అతన్ని చలింప జేయలేకపోవటం వల్ల గ్రహించగలిగాడు చలపతిరావు. శ్రేష్ఠి అదృష్టానికి చలపతికి యీర్ష్య కూడా పుట్టింది, జన్మ ఎత్తినందుకు తాను శివరాత్రి శివరాత్రికైనా శివదర్శనం చేసుకోలేకపోగా, యీ శ్రేష్ఠి యీ రోజూ ఆ రోజూ అనకుండా ‘ప్రతినిత్యం’ ఆ మహాద్భాగ్యాన్ననుభవిస్తున్నందుకు.

“నాగేంద్రహారాయ త్రిలోచనాయ... తస్మై న కారాయ నమశ్శివాయ” అన్న శివానంద లహరిలోని శివపంచాక్షరీ ధ్యాన శ్లోకాన్నీ, తరువాత ‘“పాప పంకిలాన్ని క్షాళనం జేసి పునీతుణ్ణి జేయుమయ్యా! మహేశా! పాప జనోద్ధారకా!” అనే అర్థాన్నిచ్చే మరో శ్లోకాన్నీ, సజల నయనాలతో అతిదీనుడై తలమోడ్చి, వల్లించి సాష్టాంగ నమస్కారంజేసి నిలుచుని, అతులితభక్తిని లెంపలు వేసికొని ప్రదర్శించి, పూజారి పున్నయ్య “పాదోదకం పావనం శుభం” అని యిచ్చిన తీర్థాన్ని పుచ్చుకొని, “శ్రీ ఉమామహేశ్వర ప్రసాద సిద్ధిరస్తు” అని దీవిస్తూ యిచ్చిన రుద్రపాదాలను స్వీకరిస్తూ, ‘అరణా’ కాసును పళ్ళెంలో ఘలుమనేట్లు వేసి, విభూతినీ మారేడు దళాలను గ్రహించి, విభూతిని భక్తి శ్రద్ధలతో పూసుకొని, మారేడుదళాలను నంది ముఖంపైన వేసి నమస్కరించి, మూపురంమీదుగా శివలింగాన్ని దర్శించి “హరహరా మహాదేవా!” యని లేచి, మళ్లీ చెంపలు వేసుకుని- నందిమూడుమీది మారేడు దళాన్ని భక్తితో పుచ్చుకుని తలమీద వేసుకొని, ఉమాదేవి దర్శనం చేసుకొని, పూజా కుంకుమ నుదుట ధరించి, సరాసరి ఆలయపు మంటపంమీదకు చేరి “మహేశా! మహేశా!” అంటూ కూర్చునితనవెంట అనుసరించివస్తున్న చలపతిరావును చూచాడు శ్రేష్ఠి. చలపతిరావు కళ్ళు నిజంగా చెమ్మగిల్లాయి; శివదర్శనం జేసుకుందు కింత కొండ ఉందనైనా తనకు తెలిసినందుకు.

చలపతిరావును హస్తసంజ్ఞతో ప్రశ్నించాడు శ్రేష్ఠి ఎప్పుడు రావటమని. వెంటనే తనవెంట రమ్మని చేతితోనే చెప్పాడు. అప్పటికే దాదాపు ఎనిమిదిగంటలు కావటం వల్లా, మరెవరూ వచ్చేవాళ్ళు లేనందువల్లా గుడికి తాళం వేసి పూజారి పున్నయ్యకూడా వీళ్లననుసరించాడు. త్రోవలో పున్నయ్య చలపతిరావుకు శ్రేష్ఠి చాలా భక్తిపరుడనీ, నాగాలేకుండా దేవాలయానికి వస్తాడనీ, శివాలయంనుంచి విష్ణ్వాలయానికి వెళ్ళి అక్కడ భజన పూర్తయ్యాకగాని, యెవరితోనూ మాట్లాడడనీ. పూజారియిల్లు రావటంతో పున్నయ్య చీలిపోయాడు. చలపతిరావూ శ్రేష్ఠీ గోపాలస్వామి ఆలయానికి చేరుకున్నారు.

* * *

గోపాలస్వామి ఆలయాన్ని చిన్న గుడంటారు రావూరులో. ఎప్పుడో గుడికట్టించినప్పుడు పరచిన పెద్ద పెద్ద బండలు నునుపు జేలిపోయాయి గుడిముందు. ఆ బండలమీద భజనపరులంతా ఆసీనులై ఉన్నారు రెండు వరుసలుగా యెదురెదురుగా. ఓ వరుసకు తలవైపు కరణం రంగనాథరావుగారు చేతిలో జేగంట పుచ్చుకుని పట్టుపంచెతో కూర్చొనున్నారు. వారి యెదురు శ్రేణిలో జగన్నాథంగారు మరోజత తాళాలతో కూర్చున్నారు. వారివెంట రాయసంవారూ, వారి తర్వాత సాతాని తాతయ్య; తాతయ్య కెదురుగా ఖాళీలో చతికిలబడ్డాడు రంగయ్య శ్రేష్ఠి కరణంగారి శ్రేణిలో. ఈ శ్రేణి కెదుటి శ్రేణిలో మునసబు రంగారెడ్డి సంగనామాలూ, పట్టెవర్ధనాలతో నో జతతాళాలు తీసుకొని కూర్చొనున్నారు. భజన పరులంతా యిక సంసిద్ధంగా వున్నామన్నట్టు తాళాలు చప్పుడు చేయసాగారు. మునసబు రంగారెడ్డి “కానివ్వండి కరణంగారూ!” అన్నప్పుడు గుర్తించాడు మునసబును. వెంటనే మళ్ళీ జీవితంమీద విరక్తి వంటిది పుట్టుకొచ్చింది చలపతికి. సంగనామాలూ, పట్టెవర్ధనాలూ తీర్చి, పిలక ముడివేసుకొని భజనకు వచ్చిన మునసబును చూడగానే; అంతా భగవంతుణ్ణి గురించీ పరలోకాన్ని గురించి ఇంత పాటుపడుతుంటే తను యీ సంసారపు జంజాటంలో పడి వుక్కిరి బిక్కిరయిపోతూ జీవితాన్నంతా ఇహ చింతలతోనే వృథా చేస్తున్నందుకు.

తాళాలు ఆదితాళంలో ధ్వనితరంగాల్ని కలిగిస్తున్నయ్. భజన బృందమంతా రంగనాథరావుగారు చెపుతున్న కీర్తనను పాడుతున్నారు. సజీవంగాని మృదంగం సైతం భగవద్భజనను విని సజీవమై ‘తక తక’ ధ్వనులను పుట్టిస్తూ తన జీవితాన్ని ధన్యం జేసుకుంటున్నది. చైతన్యరహితమయిన జేగంట

# ★ రావూరి రంగయ్యలు ★

శైలవ్యవంతమై భగవత్కీర్తనం జీవితా న్నర్పిస్తున్నది. అతి భక్తిపరుడై, రెండుకో సిగ్గుపడుతూ, మరెవ్వరికీ వినిపించనంతటి స్థాయిలో చలపతి పాడుతున్నాడా పాటను. "ప్రారబ్ధము లన్నెరక చేసితి నేరములెంచకు రామా! పాపహరా నీ పాలను బడితిని పరిరక్షింపుము రామా! శ్రీ రఘునందన సీతారమణా శ్రితజన పోషకరామా!" అరమోడ్పు కన్నులలో నుంచి నీరు కారిపోయినా ప్రార్థనలో చలపతి. హృదయం ద్రవించి రసం పెల్లుబికి కంటిధారతో గానంచేశాడు. తాళగతి మారింది. తాడనగతి మారింది. రాగధోరణి మారింది. రస మింకిపోతున్నట్లయి కండ్లు తెరచిన చలపతిని కర్ణేంద్రియాలూ చక్షురింద్రియాలు వెక్కిరించాయి నీవా తాళాన్ని వేయగలవా? అన్నట్లు ప్రశ్నించి తదేకధ్యానంలో అవగాహనచేసికో ప్రయత్నిస్తున్నాడా తాళాలను చెవులు రిక్కించి వింటూ. "జై శ్రీమద్రమారమణ గోవిందా హరి!" అని గోవిందకొట్టారు. తాళాలు నిలచాయి. మృదంగం శ్రుతి సరిచేసికొంది. భజన పరులంతా వోరూరు మాటలు కుడుచుకున్నారు.

శ్రేష్ఠి 'వ్రా' అని కొద్దిగా ఆలాపనజేసి అందుకున్నాడు. "ఎవడబ్బ సొమ్మయ్యా? రామచంద్రా! సీతమ్మకు చేయిస్తి చింతాకు పతకమూ రామచంద్రా!" అని. తాళాలు తాళాన్నందుకున్నయ్. మృదంగం మృదువుగా వరుస నందుకుంది. భజనపరులు పాట అందుకున్నారు. "ఆ పతకానికయ్యె బట్టె పదివేల వరహాలు రామచంద్రా!" భద్రాద్రి రామన్నా, కంచెర్ల గోపన్నా మెదిలారు చలపతి హృదయంలో. పాట నడుస్తున్నట్లల్లా గోపన్న చెప్పించి కట్టించిన ప్రహరీలదగ్గరనుంచి, రామయ్య కుళాయీ, సీతమ్మ చింతాకు పతకమూ, లక్ష్మయ్య పచ్చలపతకమూ అన్నీ వరుసన రూపులు కల్పించుకున్నాయి చలపతి అంతర్దృష్టిలో. "అదిగో భద్రాద్రీ, గౌతమి యిదిగో, చూడండీ!" మునసబు రంగారెడ్డిదీ గొంతుక. "మునముందు సీతా మదితో, లక్ష్మణుడూ చేరి కొలుస్తుండగా, భరతుడు దండాన్ని ధరించి వోవైపూ, శత్రుఘ్నుడు వింజామర వేస్తూ మరోవైపూ, పాదసేవ చేస్తూ పవనసుతుడూ వుండగా పట్టాభిరామయ్య నీలమేఘచ్ఛాయతో, పద్మనయనాల్తో, ఆజానుబాహువులతో, విలును ధరించి, పీతాంబరధారియై" దర్శనమిచ్చాడు చలపతికి. ధన్యజీవయ్యానని తలచాడు చలపతి. వృత్తి చెప్పారు 'లోకాస్సమస్తా స్సుఖినోభవంతు' అని.

ఇవ్వాళ రంగారెడ్డిగారిది అనుపూజ అని వెల్లడిస్తూ శ్రీనివాసాచార్లు 'మంత్రపుష్పం' మొదలుపెట్టారు. తీర్థప్రసాద పానీయాదులు కరణంరంగనాథంగారు పుచ్చుకున్నాక అందరికీ పంచిపెట్టారు. ఎవరిఇండ్లకువారు బయల్దేరారు. రంగనాథ రావుగారు చలపతిని కుశలప్రశ్నలు వేసి, మన భలానా వారబ్బాయని ప్రకాశంగా పలికి, "రేపు వుదయం వస్తావు కదూ?" అని అడిగి, అలాగేనని చెప్పించుకొని అందరికీ సెలవిచ్చి వెళ్లారు. సెలవు పుచ్చుకున్న చలపతి శ్రీనివాసాచార్యులింట్లో గడిపాడా రాత్రి.

* * *

చలపతిరావు తండ్రి కడపజిల్లాలోని రాయచోటికి వుద్యోగరీత్యా వెళ్ళి స్థిరపడిపోయాడక్కడ. రావూరిని ఆయన ముప్పై ఐదు సంవత్సరాలైంది వదలిపెట్టి. చలపతిరావు జననమూ బాల్యమూ అంతా రాయచోటిలోనే. రావూరును తాతగారి వూరనే అభిమానం కొద్దీ వూరూ తెలిసిన తరువాత వొకటి రెండుమార్లు తండ్రితో వచ్చి చూచాడు. ఆ రోజుల్లో రాయచోటిలో వున్న మిడిల్ స్కూల్లోనే మూడవఫారం దాకా చదివి పై చదువుల కెక్కడకూ వెళ్లలేక అదే ఘనంగా భావించి సాహుకారు గుమాస్తాగా జీవితాన్ని ప్రారంభించాడు చలపతి. అతను వుద్యోగానికి వచ్చిన కొద్ది రోజుల్లోనే తండ్రి ఖాయిలాపడి వుద్యోగాన్ని విరమించుకోవలసి వచ్చింది. చలపతిరావు సంపాదనకుతోడు రావూరిలో వున్న యెకరం వలభై సెంట్ల భూమి మీద వచ్చే ఆదాయంతో, భారమే అయినా, యెట్లాగో కాలాన్ని గడుపుకొస్తున్నారు నోటిమంచితనాన. మరి, కొన్నాళ్లకు షాహుకారు ఐ. పి. పెట్టటం వల్ల ఆ కాస్త ఆధారం కూడా పోయింది. కష్టాలన్నీ కట్టగట్టుకొని వస్తాయంటారు. దీనికి తోడు తండ్రి జబ్బు యెక్కువైంది. ఒక్కగా నొక్క చెల్లి కమల పుష్పవతి అయిం దావాడే. తల్లి దిరిపరి తోచక ఏడ్చింది అచ్చటా ముచ్చటా తీర్చుకోవటానికి లేకపోయిందని. చలపతి భార్య ఆ రోజే ప్రసవించింది. చచ్చి బ్రదికిం దనుకున్నారామె నంతా. ఊళ్ళోనే వున్న అత్తవారూ అంతంత మాత్రపు స్థితిగలవారే గాబట్టి పురిటి కూడా తీసుకోలేకపోయాడు చలపతి. ఎవరో వో ధర్మదాత దయవల్ల మరో వారం రోజుల్లో 'రోడ్డుమేస్త్రీ' వుద్యోగం దొరికింది చలపతికి. తండ్రి రోగం వర్ధకొంది. చెల్లికి నీళ్ళు పోశారు. భార్యకు పథ్యం పెట్టారు. అంతా చలపతి అదృష్టవంతు డనుకొన్నారు. బిడ్డ పుట్టిన వేళావిశేషమన్నారు భార్యవైపు బంధువులంతా, ఇదంతా చూసి మురిసిపోవటానికి చలపతి మేస్త్రీకి తీరిక చిక్కలే దావాడుకూడా రోడ్డుమీదికి పోవలసివచ్చి.

ఎప్పుడో అయిదారేండ్ల నాటి దీసంగతి.

క్రిందటేసల ఒకటో తారీఖు నాటికి చలపతి యిద్దరు పిల్లలకు తండ్రై, తాను తండ్రిలేని వాడయ్యాడు. చెల్లెలికి మాట్లాడిన సంబంధం శ్రావణంలో వివాహం చేయకపోతే చెడిపోవటానికి సిద్ధంగా వుంది. రోడ్డుమేస్త్రీ వుద్యోగం రూపు మాసి పోయింది దయా దాక్షిణ్యాలులేకుండా. కానీ అర్థణా కూడబెట్టితే తండ్రి దినవారాలు గడచా మన్నాయి, మరో ఐదో పదో అప్పుతో. ఈ స్థితిలో యేం చెయ్యటానికి పాలుపోక చలపతిరావూర్లోని భూమి అమ్మి, చెల్లెలి పెండ్లయిం దనిపించుకొని, వో నాలుగైదు వందలు మిగిలితే చిల్లర కొట్టయినా పెట్టుకొని కాలం గడపాలని నిశ్చయించుకొని, పదేండ్ల తర్వాత మళ్లీ యిప్పుడొచ్చాడు రావూరుకు. పదేండ్ల క్రిందట తండ్రితో వచ్చినప్పుడు యేర్పడ పరిచయమే చలపతికి, కరణం మునసబులతోటీ, శ్రేష్ఠితోటీ.

* * *

మర్నాడు ప్రొద్దున్నే కరణం రంగనాధరావుగారింటికి వెళ్లాడు చలపతి. అనుష్ఠానాన్ని పూర్తిజేసుకొని, విభూతి రేఖలతో, నవ్వుతూ వెలుపలికి వచ్చారు రంగనాధరావుగారు. నిండు చేతులచొక్కా, యెర్రరంగుపంచా, చేతికి 'వాచి' ధరించి, క్రాపుదువ్వి, పిలక ముడి వేసి యెంతో ముచ్చటగా వున్నాడు పెద్దమనిషి తరహాలో. చలపతిని వోకుర్చీలో కూర్చోమని, నరసరావుపేట పడకకుర్చీలో కూర్చుంటూ యోగక్షేమాలు అడిగి, తండ్రి గతించినందుకు సానుభూతి వెల్లడించి, "నీవు వ్రాసినవుత్తరం అందిందోయ్. భూములకు ధరలు బాగా పడిపోయివున్నయ్. రైతాంగం దగ్గిర నాట్లకాలం కావటాన డబ్బు వుండేరోజులూ కావు. ఈ యేటికి విక్రయం మానుకుంటే మంచిదని నా అభిప్రాయం." అన్నారు నగిషీగా చుట్ట చుట్టుతూ. గుండె ఝల్లుమన్న చలపతి తన స్థితంతా యేకరువుపెట్టి చెల్లిపెండ్లి యీ శ్రావణంలో చేయకపోతే మళ్లీ సంబంధం దొరకటం కష్టమనీ, యెలాగైనా వచ్చినంత ధర రాబట్టి అమ్మకపోతే గత్యంతరం లేదనీ వెళ్ళబోసుకున్నాడు.

ఇంతలోనే "లక్ష్మీనారాయణ! లక్ష్మీనారాయణ" అంటూ గడపదాటి వచ్చిన శ్రేష్ఠికి రికార్డుప్లేటును ఆసనంగా చూపారు కరణంగారు, శ్రేష్ఠి నమస్కారాన్ని ధిగదర్పితం జేస్తూ, లక్ష్మీనారాయణ స్తుతితో ఆసనాన్నలంకరించిన శ్రేష్ఠి చలపతిని కుశల ప్రశ్నలు వేసి, కరణంగారిచ్చిన పాటిపాగాకు పారదీస్తూ "మొన్న మొన్న మనకండ్లెదట పుట్టిన చలపతి యెంతయ్యాడండీ!" అని ఆశ్చర్యాన్ని ప్రకటించి, "అయితే నీకిప్పుడు పిల్లలెంతమం"దని ప్రశ్నించి, "ఇంకేం! ఇద్దరూ మగపిల్లలే!" అంటూ కనుబొమలెగరేస్తూ, తలకాయాడిస్తూ వోనవ్వునవ్వాడు. "వాడికేమయ్యా! మహారాజు యిద్దరూ చెరో పదివేలూ కొట్టుకొస్తారు" అగ్గిపుల్ల వెలిగించి చుట్టముట్టిస్తూ మూడువాయిదాల్లో పూర్తి చేశారామాటను రంగనాధరావుగారు.

పంగనామాలమతీర్చి ప్రత్యక్షమయ్యాడు మునసబు రంగారెడ్డి అదేసమయంలో. బంగారుమురుగులూ, పంగనామాలూ, మొలన వ్రేళ్లాడే తాళాలగుత్తి, తలగుడ్డా, చేతిలో వంకెకర్రా, ఎదురరొమ్మున సగం నెరసిన రోమసముదాయం, మంచి నిండుగా వున్నాడు మనిషి. వస్తూనే చలపతి క్షేమాల్నడిగి, చేతిలో సిద్ధంగావున్న చుట్టచివర కొరికిపారవేసి, "ఏది రంగయ్యా!" అంటూ చుట్టా చుట్టా జోడించి కుప్పుకుప్పుమంటూ కాల్చారు శ్రేష్ఠి, మునసబూ మరో అగ్గిపుల్లను ఖర్చుపెట్టకుండా.

కరణం రంగనాధరావు మునసబు రంగారెడ్డితో చెప్పాడు చలపతి సంకల్పాన్ని. చప్పరించిన మునసబు, "ఇప్పుడేం ధరలున్నయ్యనీ, యెవడికాడ డబ్బుందనీ? మీ బ్రాహ్మల పనులన్నీ యింతేనండీ! అదునులో అయితే యెవుడికైనా చెప్పినా అందంగానీ!" అన్నాడు.

"అది నిజమేగాని మరి యెవురవుసరం వారిది. లేకపోతే కరణంగారు చెప్పినప్పుడే యినుకునేవారు. ఏదో వుపాయం జెయ్యకపోతే యెట్టాగండీ మీరూ అట్టా అనీ" సపోటా జేశాడు చలపతిని రంగయ్యశ్రేష్ఠి.

"అవును రెడ్డి! తప్పనిసరయ్యేగదా వాడైనా నిక్షేపంలాటి భూమిని విక్రయం జేయాలనుకోవటం. అవతల పిల్ల పెండ్లితో వ్యవహారమాయె. ఏదో వొకటి చెయ్యక తప్పదు మనకు," రంగనాధరావు కర్తవ్యాన్ని వెలడించారు, దమ్ములాగి దగ్గుతూ.

పొగవదుల్తూ ఆలోచిస్తున్న మునసబు, "యెట్టా తెగలబెట్టటం యిప్పుడు?" అని అటు ప్రకాశమూ, యిటు స్వగతమూ గాని గొంతుకతో అనటమే తడవుగా రంగయ్యశ్రేష్ఠి అందుకున్నాడు:

"పొలమైనా మరీ అన్యాయమైంది గాదుగా! యేదో కాడికి తెగలేయుందండి" అని.

"ఎంతకైనా కొనేవాడేడీ?" అన్న మునసబుకు, "ఏడీ? అంటే యెవడైనా పుట్టుకొస్తాడేమిటి మున్సబూ, నీ చేలో కల్సేదాయె నీవేతీసుకో ధరగట్టి" అని రంగనాధరావుగారు తేల్చారు.

"బాగా చెప్పారు. వొకరిచ్చే ధరకి పది రూపాయలు తక్కువేయియ్యి" అని లాభసాటి బేరాన్ని శ్రేష్ఠి సూచించాడు.

"రామ! రామ! అవస్థల్లోవున్న ఆయనకి పదిరూపాయ తక్కువియ్యాల్సింది బోయి అదేం మాటయ్యా అంతా కోను లేసం!" యీ వడించుకుంటూనే మునసబు అన్నాడు.


చలపతిని కనుగీరి లోనికి తీసుకొని వెళ్లి వచ్చిన రంగనాధరావు, "మునసబూ! పాపపుణ్యాలు నీమీదబెట్టాం, యిహానీకు తప్పదు నీయిష్టమొచ్చిన ధరయిచ్చి తీసుకో నీవైనా బ్రాహ్మడి సొమ్ము వుట్టపుడియంగా తీసుకుంటావుట్లే. హరాయించుకోవద్దూ!" అంటూ తీర్మానించారు.

"నాకాడ డబ్బేదండీ? ఆయనకిప్పుడు మిస్తుట్లమీద లెక్కకావాల్నంటే!"... మునసబు.

"డబ్బు నేనిస్తా, ధరదేల్చు. నీవు కావాలంటే డబ్బెరొకనట్లు"... కరణం.

"బాగా జెప్పారు" సాయకారం పలికాడు శ్రేష్ఠి. చలపతి మాట్లాడేందుకవకాశమే లేదు.

రంగనాధరావు ఫైసలు చేసిన ధరకు అతి కష్టంమీద, శ్రేష్ఠి డబ్బిచ్చే షరతుమీద, మునసబు రంగారెడ్డికి చలపతి చేను విక్రయించబడ్డది, మొత్తం మూడు వేలకు. పంటకళ్లాల నాటికి గాని మునసబుకు డబ్బు అందదు గాబట్టి యీ ఆర్నెల్లకూ శ్రేష్ఠి యిచ్చే డబ్బుకు ధర్మవడ్డీ మూడు పావలాలుగా నిర్ణయించి, అవసరం చలపతిది గాబట్టి అర్ధరూపాయి అతనిమీదా, పావలాను పొలం కొన్న మునసబుమీదా నిర్ణయించారు ధర్మంగా కరణంగారు. వ్రాతకోతలయ్యాక కరణంగారింట్లో వే

ఆదగును అణచండి
ఆ గొంతు
పుండును
ఉపశమింప
జేసి
మాన్పండి

పెప్స్ టేబ్లెట్లు గొంతు, రొమ్ము బాధోపశమన, నివారక సారములు కలవి మీరు పెప్స్‌ను చప్పరించునపుడు ఈ సారములు ఆవిరి అయి, మీ శ్వాసద్వారా గొంతుకలోనికి, శ్వాసమార్గం, శ్వాసకోశాలలోనికి కొనిపోబడుతాయి. ఇలా అవి సరాసరి మిమ్ము బాధించే భాగాలను చేరుకుంటాయి. అందుకే పెప్స్ అంతశక్తివంతమై, జగద్విఖ్యాతి గాంచినవి. పెప్స్ దగ్గులను అణచివేస్తాయి. గొంతుపుండు బాధను ఉపశమింపజేస్తాయి, మీ శ్వాసకోశాలను రక్షిస్తాయి. కఫమును కోసివేసి, శ్వాసబాధను పోగొట్టుతాయి! ఇవ్ఫ్లుయేంజా, బ్రోంకైటిస్ చికిత్సకు ఇవి అమోఘమైనవి.

పెప్స్ సేవించండి.
PEPS



జగద్విఖ్యాతిగాంచిన
గొంతు, రొమ్ము టేబ్లెట్లు.
మందు లమ్మేవారి అందరివద్దా లభిస్తాయి.

మద్రాసు సోల్ ఏజెంటు: దాదా & కంపెనీ పార్కు టౌన్, మద్రాసు-3.

# ★ రావూరి రంగయ్యలు ★

భోజనాని కొగాడు చలపతి, ఆయన ఆహ్వానం మీద.

సాయంత్రం రేమీ తోచక చివరి సారిగా పొలాన్ని చూచుకొని వద్దామని వెళ్లి చలపతి తిరిగి వచ్చేసరికి రంగనాథరావు గారి గొంతుక: "......పాపేభ్యః రక్షంతాం యదాహ్న పాపమకార్షం మనసా వాచా హస్తాభ్యాం పద్భ్యాముదరేణ శిశ్నా..." అని వినిపిస్తోంది. అక్కడనుండి శివాలయాని కొకసారిగా వెళ్ళివద్దామని వెళ్ళిన చలపతికి భక్తి ముద్రలో నిన్నటిలాగే నిలబడి ప్రార్థన జేస్తున్న రంగయ్య శ్రేష్ఠి కనిపించాడు. అతని వెనకే తానూ నిలబడ్డాడు చలపతి బొమ్మలా. నిన్నటికీ ఈరోజుకీ శ్రేష్ఠి విధానంలో మార్పేమీ కన్పించలేదుగాని, రుద్రపాదాలు స్వీకరిస్తూ "నిన్న అర్చనా యిచ్చా" నని మాత్రమన్నాడు శ్రేష్ఠి. పూజారి పున్నయ్య పళ్లెం నిన్న ఘలుమన్నది ఈరోజున లేదంతే. త్రోవలో పున్నయ్య చలపతితో శ్రేష్ఠికి రోజా కానీ వేయటం రివాజనీ, నిన్న అర్చనా యివ్వటంవల్ల యివ్వాళ కానీ చెల్లుపడిపోయిందని చెప్పాడు. చిన్న గుడిలో చిన్నా పెద్దా నిన్నటిలాగానే కూర్చొనున్నారు. నిన్నటిలాగే భజన ప్రారంభమైంది "క్రూరకర్మము నేరక జేసితి నేరము లెంచకు రామా! పాపహరా నీ పాలనుబడితిని పరిరక్షింపుము రామా!" అని కరణం రంగనాథరావు ప్రారంభించిన పాట నిన్నటి రసాల్నూరించలేదు చలపతిలో. కాని ధర్మాత్ముడైన కరణంగారు యీ పాటను మాత్రం పాడ నవసరంలేదు, క్రూరకర్మ లాయన నేరకకూడా చేయజాలడు గాబట్టి యనుకున్నాడు తన కష్టగాథను విని యేదో వో ధరకు పొలా న్నమ్మిపెట్టిన సందర్భాన్ని ఉదాహరణగా తీసుకొని. రంగయ్యశ్రేష్ఠి "సీతమ్మకు జేయిస్తి చింతాకు పతకము రామచంద్రా!" యన్నప్పుడు, వచ్చే మూడు వేలలో రెండు వేలు అల్లుడికి కట్నంగా యిచ్చి, మిగిలిన వెయ్యితో పెండ్లిజేస్తే యిక తన చిల్లర వ్యాపారం సంగతేంగానని పించి, చివరి "రామచంద్రా!"తో మాత్రం స్వరం కలిపాడు. ప్రక్కన భజనగీతం కుప్పిపట్ల ఫక్కిలో నడుస్తోంది. "ఎ...వ........డ...... బ్బా..... సొమ్మంటా?" అని శ్రేష్ఠి ప్రశ్నిస్తుంటే, "నిన్నే నోయ్, రామచంద్రా!" అని కరణం మునసబు ఏకమై నిలవేస్తున్నారు. చలపతి నిన్నటి, "ముదమున సీతా ముదితకు లక్ష్మణుడూ చేరి కొలుస్తున్న పట్టాభిరామయ్యను" దర్శించలేకపోయాడు. చెల్లి పెండ్లియినమర్నాడు ఆకలితో కూడుకూ డొక్కలు పీక్కుపోయి దీనంగా నిలబడి తనకేసి చూస్తున్న తన భార్య, పిల్లలూ, తల్లీ మాత్రం కన్పించారు.

స్వస్తి వాచక మయ్యాక శ్రీనివాసాచార్యులు, "కరణం రంగయ్య, కోమటి రంగయ్య, మునసబు రంగయ్య ముగ్గురూ కలిసి చేయించారీరోజు ఆకు పూజ" అంటూ మంత్రపుష్పం మొదలుపెట్టారు. తీర్థప్రసాదాలు పుచ్చుకొని యెవరి యిండ్లకు వారు వెళ్లారు. చలపతిని కరణంగారు స్వయంగా వెంటబెట్టుకొని వెళ్లారు స్వగృహానికి.

* * *

"రావూరు,
జ్యేష్ఠ బ॥ ౧౨ బుధవారం

మిత్రులు చలపతిరావుగారికి,

ఉభయ కుశలోపరి:—

మీరు మీ చెల్లెలి వివాహప్రయత్నం చేస్తున్నారని తెలుస్తాను అలస్యం గానీ కుండా శుభకార్యాన్ని నెరవేర్చవలసినది. మీ చిల్లర వ్యాపారానికి పెట్టుబడిని ఎలాగైనా అందులోనే మిగుల్చుకోవలసింది. లేకపోతే ముందు యిబ్బందిపడవలసివస్తారు. మీకు నేను చెప్పవలసినంతవాణ్ణి కాను. వీలైనంత తక్కువ ఖర్చుతో వివాహాలు నెరవేర్చకపోతే మనబోటి 'మధ్య కూడా లేని కుటుంబాలు' ముందుకు రాలేవు.

మీరు మొన్న మునసబు రంగయ్యకమ్మిన పొలం విషయంలో చాలా చిత్రాలు వింటున్నాము. మొదటి రోజు తరువాత మిమ్మల్ని కలుసుకోలేకపోవటంవల్ల నాకు ఇందులో నిజానిజాలు తెలియలేదు. వెంకటశివుడని వోక రైతుకు ఎకరం మూడు వేల చొప్పున మీ రెకరం నలభై సెంట్ల భూమిని నాలుగు వేల రెండు వందల రూపాయలకు మునసబు నిన్ననే అమ్మాడు. వెంకటశివుడితో మీరు పొలాన్ని యీ సంవత్సరాని కమ్మమని చెప్పారట. వెంకటశివుడు నాతో నిన్న పాపం ఆ పేద బ్రాహ్మడికైనా మిగిలేవి యీ వెయ్యి రూపాయలూ, మన రంగయ్యలు ముగ్గురూ నాటకమాడి నాదాకొ రాకుండాజేసి ఆయనకు టోపీ వేశారని అన్నాడు. మీ దగ్గరనుంచి నెలకు నూటికి అర్థ రూపాయి వడ్డీ చొప్పున మూడువేల మీదా ఆరు నెలలకు 90 రూ.లు. మినహాయించారటగదా! అతొంభై రూపాయల్లోనూ తలా ముప్ఫై సమంగా పంచకుండా, "మాటేగదా నీకడ్డమేసిందని తనకు 10 రూపాయలే యిచ్చి, కరణం రంగయ్యగారు యాభై రూపాయలూ, మునసబు రంగయ్యగారు ముప్ఫయి రూపాయలూ తీసికొన్నారు, ఈ కాలంలో న్యాయమెక్కడుం" దని, కోమటి రంగయ్య నిన్న రహస్యంగా నాతో అన్నాడు.

ఇంతకూ మీ కన్యాయం జరిగిందని కాసేపు అఘోరించాను అంతకన్నా చేసేదేమీ లేదు గాబట్టి. ఎవరి అదృష్టం వారిది.

తరచు మీ యోగక్షేమాలు తెలియజేస్తుండండి. సెలవు.

మిత్రుడు,
శ్రీనివాసాచార్యులు."

చలపతి బుర్ర గిర్రున తిరిగిపోయింది. రెండు కండ్లనుంచీ రెండు నీటి బిందువులు టపటపా రాలాయి జాబుపైన. పండ్లు బిగుసుకుపోయి పటపటలాడాయి; ఆరోజు సంఘటన యిట్టే కండ్లకు కన్పించింది.

వెంకటశివుడు చలపతిని పొలాన్ని గురించి హెచ్చరించి ఎకరం రెండు వేల అయిదు వందల చొప్పున బేరం తనదనీ మరొకరికి మాట యిచ్చే ముందు తనతో వో మాట చెప్పి అవతల మాట యిమ్మనీ చెప్పాడు. రహస్యంగా పిలిచి లోలికి తనను తీసుకొని వెళ్లినప్పుడు కరణంతో చెప్పాడీమాటను చలపతి "అబ్బాయ్! ఈ వూ రొట్టి దగుల్బాజీ రకం. అంతి ధర యింతిధర అని వూరికే బేరాలుపెంచి చివరకు చెడగొట్టటం యిక్కడి ఆచారం. అందులో ఆ వెంకటశివుడు మొదటివాడు. అసలే అవతల అమ్మాయి పెండ్లి పెట్టుకున్నవాడివి. దగాపడబోకు" అని చెప్పి యీ వడ్డీ వ్యవహారం అట్లా పరిజేస్తానని చెప్పాడు. అది నమ్మినతను మళ్లీ వెంకటశివుడు హెచ్చరిస్తే అమ్మనని అబద్ధమాడాడు.

ఈ ఆలోచనతోనే చలపతి ముగ్గురు రంగయ్యల్నీ తలుచుకొన్నాడు. ముగ్గురివీ యెర్రరంగు పంచలే. ముగ్గురూ భజనపరులే. ముగ్గురూ రంగుల రంగయ్యలే. రంగు వేసికోకుండానే నాటకమాడి తనకు బురదపులిమినందుకు కుమిలిపోతూ నులకమంచంమీద పడుంవాల్చి కన్నుమూసిన చలపతికి, "పాపేభ్యో రక్షంతాం మనసా, వాచా, ...." అంటూ సంధ్యావందనాన్ని జేస్తున్న కరణం రంగయ్య, శివాలయంలో చేతులు గట్టుకొని నిలబడి ప్రార్థనజేస్తున్న కోమటి రంగయ్య, క్రూర కర్మములు నేరక జేసి నంటూ భజనజేస్తూ ఆకుపూజలు చేస్తున్న మునసబు రంగయ్య కలలోకొచ్చారు.

"రంగు పంచేలేమిటి? రావూరి రంగయ్యలేమిటి? లెండి లెం"డని లేపింది చలపతిని భార్య.

"ఊళ్లు మ్రింగేవాళ్లు, గుళ్లు దోచేవాళ్లు వూళ్లో చలామణీ అవుతారయా!" అంటూ ప్రక్కింట్లో రేడియోలోంచి వినిపిస్తోంది. ★